


www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు



### తొర్రూరులో బీఆర్ఎస్ నుంచి

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి






తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–మే 8:

గురువారం తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిష్టపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఇది కేవలం పార్టీ మార్పు కాదు, ప్రజల కోసం పనిచేయాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరితంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ నాయకత్వంపై కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి చందారు. అందుకే ప్రజలకు అభివృద్ధిపై పనిచేస్తున్న ప్రభుత్వం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే కాంగ్రెస్ పార్టీలోకి వారు చేరారు అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలనే దృక్పథంతో యువత, మహిళలు, రైతులు అందరూ కాంగ్రెస్ వైపు ఆకర్షిత మవుతున్నారని వారు అన్నారు. పార్టీలోకి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, బాధ్యతలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, యువజన నేతలు, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

- అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 8:

అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణలోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్‌ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం, బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తు శిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.



కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్ట థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ ఫోర్టును సందర్శిస్తారు. ఇదే

రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు- చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారులచే నిర్వహించే ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.





## బండి కార్యాలయానికి బెదరింపులు

- నాదర్‌గుల్ నుంచి కాల్ వచ్చినట్లు గుర్తింపు
- రంగంలోకి దిగి కెపి రావు అనే వ్యక్తి అరెస్ట్

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 8:

తాను చెప్పిన పని చేయాలని.. లేకుంటే మీ సంగతి చూస్తాంటూ ఓ అజా&ఝుత వ్యక్తి న్యూఢిల్లీలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి గురువారం ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వెంటనే స్పందించింది. ఈ బెదిరింపులపై ఆయన కార్యాలయం.. హైదరాబాద్‌లోని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు ఫోన్ చేసి వివరించింది. దాంతో సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు.. పోలీసులు రంగంలోకి దిగారు. ఆ క్రమంలో ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎక్కడి నుంచి ఫోన్ చేశాడంటూ.. సెల్ టవర్ల ఆధారంగా విచారణ చేంట్టారు. దీంతో ఆదిభట్ల పరిధిలోని నాదర్ గుల్ సమీపంలో జయసూర్యనగర్‌కు చెందిన కేపీ రావు.. ఈ ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కేపీరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఆ తర్వాత అతడిని పోలీసులు విచారిస్తున్నారు. అయితే గతంలో సైతం కేపీ రావు.. లంచాల కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు- పలువురు రాజకీయ నాయకులకు ఈ తరహా ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడే వారని విచారణలో గుర్తించారు.

## బలూచీలో ఊపందుకున్న స్వాంత్ర్య పోరాటం

- పాక్ జెండాలు తొలగించి బలూచీ జెండాలు ఎగరవేత

లాహోర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 8:

పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో స్వాతంత్య్ర పోరాటం మరోసారి తెరపైకి వచ్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇందుకు తన కార్యకలాపాలను ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాకిస్తాన్ ప్రభుత్వానికి మరో కొత్త సవాళు ఎదురయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న పరిస్థితిలో ప్రస్తుత పరిస్థితులను బీఎల్ఏ తమకు అనుకూలంగా మార్చుకుంటూ తమకు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్‌ను బలంగా వినిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక ప్రజలు పాకిస్తాన్ జెండాను తొలగించి, వాటి స్థానంలో బలూచిస్థాన్ జెండాలను ఎగురవేస్తున్నారు. అంతేకాకుండా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇదివరకే తమకు ప్రత్యేక దేశం కావాలని పాకిస్థాన్ సైనికులపై దాడులు చేసింది. ఒక పక్క భారత ప్రతీకారుల దాడులతో ఒణికిపోతున్న పాకిస్తాన్‌కు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తమ ఆందోళనతో పాక్‌ను మరింత ఉక్కిరిబిక్కిరి చేసేలా కనిపిస్తుంది.

## దేవుడా మా దేశాన్ని కాపాడు

- పాక్ ఎంపి వేడుకోలు వీడియో వైరల్

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 8:

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాల నడుమ పాక్ పార్లమెంటులో ఓ సభ్యుడు చేసిన వ్యాఖ్యల వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తమ దేశాన్ని కాపాడాలంటూ దేవుడిని వేడుకుంటున్నట్లు అందులో కనిపిస్తోంది. మన దేశం బలహీనంగా ఉంది. అందుకే ఈ దేశాన్ని కాపాడాలంటూ మనమంతా ఆ దేవుడిని ప్రార్థిద్దాం అంటూ ఎంపీ, విశ్రాంత సైనికాధికారి మేజర్ తాహిర్ ఇక్బాల్ పార్లమెంటు వేదికగా విజ్ఞప్తి చేశారు. మేం నిస్సహాయ స్థితిలో ఉన్నాం. నీ దయ ఉంటే మేం విజయం సాధిస్తాం.

# మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలి

## స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

## మహిళ మణులు స్వయం శక్తితో ఎదగాలి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 08:



మహిళలు అన్ని రంగాలలో స్వయం శక్తితో ముందుకు సాగాలి అని వరంగల్ డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, డీజీఎం అశోక్ అన్నారు. లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మిల్లెట్ ఆహార ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. మిల్లెట్ తో తయారుచేసిన ఆహార ఉత్పత్తులను ఆయన పరిశీలించి, తయారీ, బాండింగ్, మార్కెటింగ్, ప్యాకింగ్, నిర్వహణ మూలధనం, ఖాతా పుస్తకాల నిర్వహణ వంటి పలు అంశాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో తల్లూరి లత, చైర్మన్ తల్లూరి శంకర్ తో కలిసి మాట్లాడారు. మహిళా సంఘాల బలోపేతానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. మహిళలు మిల్లెట్ ఆహార తయారీ ఉత్పత్తులపై మాత్రమే దృష్టి సారించకుండా, వాటి మార్కెటింగ్ అంశాల పైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వినియోగదారుల యొక్క అభిరుచి మేరకు ఆహారపు ఉత్పత్తులను తయారు చేసి విక్రయించాలన్నారు. వీటి ఉత్పత్తులు కేవలం గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కాకుండా, పట్టణ ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే విధంగా నాణ్యతతో కూడిన మిల్లెట్ ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. ఎగ్జిబిషన్లు, పట్టణ కేంద్రాల్లో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, మిల్లెట్ ఆహార ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ కేంద్రాన్ని ఒక సంస్థగా నమోదు చేసుకొని, వాటి కార్యకలాపాలు చేపట్టడం ద్వారా లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. ప్రజలు చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధిలో నాబార్డ్, ఎన్జీవో సంస్థలు అందిస్తున్న పాత్ర సద్వినియోగం చేసుకొఎన్జీవో సంస్థలు అందిస్తున్న పాత్ర సద్వినియోగం చేసుకొని ఆర్థిక వృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళలు మంగమ్మ, శ్రీరాంశెట్టి ప్రశాంతి, నాగమణి, మంగమ్మ, లలిత, అమృత, గౌతమి, జ్యోతి, సునిత తదితరులు పాల్గొన్నారు.

# సలాం ఆర్మీ జవాన్లకు సలాం

## పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పిన ఆర్మీ

## ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదులారా

## జర్నలిస్ట్ ఓరుగంటి సైదులు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ మే 08



ఆపరేషన్ సింధూర పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారతీయ సాయుధ దళాలు జరుగుతున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగా ఉందని రిపోర్టర్ సైదులు అన్నారు. అప్పుడే ఉగ్రదాడిలో అమాయకుల ప్రాణాలు తీయడం ఎంతో బాధాకరం, నరేంద్ర మోడీ సహకారంతో దెబ్బకు దెబ్బతీసిన ఆర్మీ జవానికి సలాం సలాం, ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ స్థావరాలని ధ్వంసం చేసిన ఆర్మీ జవాన్లకు ఉద్యమ నమస్కారాలు. ఎంతో సాహసపెతంగా ఆర్మీ జవాన్లు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని కోట్ల మంది భారతీయులు భారత్ వెంట అండగా నిలుస్తారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం వైపు చూడాలన్న ఉగ్రవాద సంస్థ భయపడే స్థితిలో ఉంది. ఈ రోజు వరకు ఎన్నో అక్రమాలు చేసిన పాకిస్తాని వదిలిపెట్టాం ఇప్పటినుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదు, ఖబర్దార్ పాకిస్తాన్ ద్రోహుల్లారా, భారతదేశంలో ఉండి కూడా పాకిస్తాన్ కి వత్తాసు పలికే ద్రోహుల్లారా రేపు రాబోయే రోజుల్లో భారతదేశం నుండి వెళ్ళగొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి. భారతదేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు భారతీయ పౌరుల్లాగా బ్రతికి ఈరోజు భారతదేశపు కీర్తి ప్రతిష్ట చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలి. ప్రతి మండలం, ప్రతి జిల్లా నుంచి యువతి యువకులు యుద్ధం చేయడానికి సిద్ధంగా అన్నారు. ఆపరేషన్ సింధూర పేరుతో చేపట్టిన దాడులతో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆశిస్తున్నాం.

**సలాం సలాం ఆర్మీ జవాన్లకు సలాం**



# రైస్ మిల్లర్ లు దొడ్డు వడ్లు దింపుకోవాలి

## -అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రైస్ మిల్లర్లు 5వేల బ్యాగుల చొప్పున దొడ్డుబడ్లు దింపుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం వనపర్తి మండలంలోని రాజాపేట వరి కొనుగోలు కేంద్రం, ఆమడబాకులలో లక్ష్మీ నరసింహ రైస్ మిల్, పెబ్బేరు మండలంలో సప్తగిరి రైస్ మిల్, లక్ష్మీ వారాహి రైస్ మిల్, కంబలాపూర్ రైస్ మిల్లుల్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. మిల్లుకు దొడ్డు వడ్లు వస్తె దింపుకోను అని పక్కన పెట్టడానికి వీలు లేదని కచ్చితంగా ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు బియ్యం దించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వచ్చిన లారీలను త్వరగా అన్లోడ్ చేసే విధంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

# రాజప్రసాదం పునరుద్ధరణపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

## -ఎమ్మెల్యే సూచన మేరకు రాజ ప్రసాదాన్ని సందర్శించి పరిశీలించిన "ఆర్కిటెక్ సరయు మోరే"

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా ప్రాశస్త్యాన్ని చాటిచెప్పే రాజప్రసాదా (రాజా గారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల) పునరుద్ధరణకు వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ మేరకు గురువారం ముంబైకి చెందిన ఆర్కిటెక్ "సరయు మోరే" వనపర్తి రాజప్రసాదాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణానికి వచ్చిన ఆర్కిటెక్ సరయు మోరే కు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్యలు పుష్పగుచ్ఛం శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారు రాజప్రసా దాన్ని సందర్శించి పరిశీలించారు.

చరిత్రకు ఆనవాళ్లుగా ఉండే ఇలాంటి కట్టడాలను కాపాడుకోవడం ఎంతో అవసరం అని ఈ రాజప్రసాదా పునరుద్ధరణకు కావలసిన పూర్తిస్థాయి నమూనాను త్వరలోనే తయారుచేసి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి సమర్పించను న్నట్లు ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమంలో చుక్క రాజు, వసీం, ఫాషా, రఘు యాదవ్, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల రంగం పటిష్టతపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**-1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు**
**-నీటిపారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనల ను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.గొల్లపల్లి రిజర్వాయర్,బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్, కే ఎల్ ఐ %ణ5, ణ%8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు,డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్ సంబంధించి పూర్తి వివరాలను సేకరించాల న్నారు.

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సి ఈ సత్యనారాయణ రెడ్డి, ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, డిసిఈ వెంకట్ రెడ్డి, ఈఈ లు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, డిఈఈ లు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే మురళీ నాయక్

నేటి ఫోకస్ న్యూస్ మే 08



గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న కూరగాయల,పండ్లు, మాంసా హారం మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలి అని ఎమ్మెల్యే డా.భూక్యామురళీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ప్రజలకు ఉండాలీ దినదినా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్‌వెజ్‌మార్కెట్‌ను అతి త్వరలో ప్రారంభిస్తాం రద్దీని నివారించేందుకు మార్కెట్ కు వచ్చే వారికి, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవకాశం ఉన్న అన్ని వైపులా రోడ్డు అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 08





పాలకుర్తి మండలం తో పాటు రాయపర్తి, వావిలాల, వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఓ పవిత్రమైన బంధం కుటుంబ విలువలు సంప్రదాయాలను నిలబెట్టే వేడుకలు సమాజంలో ఐక్యతను దోహదపడతాయని అన్నారు. యువత నాయకత్వ లక్షణాలతో ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు యువత దేశ భవిష్యత్తు కావడంతో వారి శక్తిని ప్రజాసేవకు ఉపయోగించాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, యకాంతరావ్, యూత్ అధ్యక్షులు హరీష్, సుధాకర్, భాస్కర్, రమేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

